# విశాఖ ఉక్కుపై ఉమ్మడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం






**గాజువాక :పెన్ పవర్, జనవరి 19:**విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీని సాధించడంలో సఫలీకృతమైన గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ విశాఖ పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎంవి భరత్ కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ లో పాలాభిషేకం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలుపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తమ దాయన శైలి లో ఒత్తిడి తీసుకొని వచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్నిర్మాణానికి 11.400 కోట్ల రూపాయల కేంద్ర సహాయని తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు విశాఖ పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ కి గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాత గాజువాకలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి. స్వీట్లు మరియు టపాకాయలు కాల్చి ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల పక్షాన నిర్వాసితుల పక్షాన అండగా ఉన్న ప్రధానమంత్రి మోడీ గారికి. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిపిఎంసి డిప్యూటీ ఫ్లోర్ గంధం శ్రీనివాసరావు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి. పుచ్చ. విజయకుమార్. 87వ కార్పొరేటర్ బోండా జగన్ 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు 79వ కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు 88వ కార్పొరేటర్ మళ్ళీ ముత్యాల నాయుడు. 65 వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు స్టీల్ టి ఎన్ టి సి నాయకులు నమ్మి సింహాద్రి. విల్లా రామ్మోహన్ కుమార్. కోగంటి లెనిన్ బాబు. రాష్ట్ర టిడిపి నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎస్ అనంత్ లక్ష్మి.. వార్డు ఇన్చార్జిలు కర్రి దశయేంద్ర. ఈల్లపు ప్రసాద్. ఎండి రఫీ.. గాజువాక టీడీపీ నాయకులు టీ. శివప్రసాద్. కోన వెంకట్రావు.నక్క సింహాచలం. అడుసుమలు దీప్తి. బాలు నాయుడు.కె. శ్రీనివాస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారన్ని ఆదుకున్న కేంద్ర ప్రభుత్వం

- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఉద్యోగులు,కార్మికులు
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం







**గాజువాక :పెన్ పవర్, జనవరి 19**

విశాఖ ఉక్కు రివైవల్ కోసం కూటమి ప్రభుత్వం చొరవ తో కేంద్ర ప్రభుత్వం 11400 కోట్ల నిధులు విడుదల చేసి విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కృషి చేసిందని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా 87వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని కూటమి నాయకులతో కలిసి ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లు ముత్యాలు, 85 వార్డ్ కార్పొరేటర్ ఇల్ల ప్రసాద్, గంతకూరు అప్పారావు. బలిరెడ్డి సత్యారావు. 86 వ వార్డు ఇంచార్జ్ నల్లూరి సూర్యనారాయణ.వార్డు అధ్యక్షుడు కనకరాజు 87వ వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, బిజెపి కో గాజువాక కన్వీనర్ లక్కరాజు సోమరాజు, జనసేన వార్డు అధ్యక్షుడు సిరసపల్లి కనకరాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు వర్రే రాంబాబు, డీవీ అప్పారావు ,కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ, ఏం. కనకరాజు,సీనియర్ నాయకులు ద్రోణాద్రి అప్పలనాయుడు, జనసేన నాయకులు కర్రి నరసింగరావు,కణితి ఈశ్వరరావు,కర్రి వెంకటరావు,చొప్పా నూకరాజు ,బోండా పైడిరాజు, సిరసపల్లి అప్పలరాజు,కణితి నాగేశ్వరరావు,గండేపల్లి రాము, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, బాలాజీ , బోండా అప్పలనాయుడు ,కర్రి కృష్ణ, మాటూరి రాము, గోకాడ భాస్కర్,నాగరాజు, బాలాజీ ,కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉక్కు కార్మికులు, నిర్వాసితులు పాల్గొన్నారు ..

## కొంత్ర్యగూడలో మంచినీటి సమస్య.



**అరకులోయ పెన్ పవర్ 19:**అరకులోయ మండలం బస్కి గ్రామపంచాయతీ కొంత్రాయిగుడ గ్రామంలో రోజురోజుకి మంచి నీరు సమస్య తీవ్రంగా పెరుగుతుందని.

కొంత్రాయిగుడ గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులు కలిసి మంచినీరు సమస్య తక్షణమే పరిష్కారం చేయాలని నిరసన చేపట్టారు. సిపిఎం పార్టీ నాయకులు సమర్ధి బాబురావు కొర్రాగూడ క్లస్టర్ పెసా కార్యదర్శి కొర్రా దేవన్న మాట్లాడుతూ, కొంతరైగూడ గ్రామంలో సుదీర్ఘకాలంగా మంచినీరు సమస్య పరిష్కారం చేయాలని గతంలో అనేక పోరాటాలు ఆందోళన నిరసన కార్యక్రమాలు చేసిన ఫలితంగా బోరు మంజూరు చేయాలని అయిందని. పంచాయితీ పరిధిలో తీవ్రమైన మంచినీరు సమస్య ఉన్న కొంత్రాయిగుడలో ఈరోజు వరకు సమస్య పరిష్కారం చేయకపోవడానికి పాలకుల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ధోరణి వల్లే సమస్యకు పరిష్కారం దొరకడం లేదని అన్నారు. బోరు తవ్వి సంవత్సరం గడుస్తున్న ఈరోజు వరకు మంచినీరు సమస్య పరిష్కారం చేయకపోవడం దారుణం అన్నారు. ఇట్టి సమస్య పరిష్కారానికి తక్షణమే విద్యుత్ ట్రాన్స్ఫారం మంజూరు చేసి పివిటిజి గ్రామం అయిన కొంత్రాయిగుడలో మంచినీరు శాశ్వతంగా సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.నీటీ ఎద్దడి నివారణకు పాలకులు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉండడం వలన అనేక జబ్బులకు గురై ఇబ్బంది పడుతున్నాము అన్నారు. సత్వరమే నీటి సమస్య పరిష్కారం చేయని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ కొర్రగూడ క్లస్టర్ కార్యదర్శి కొర్రా దేవన్న సిపిఎం పార్టీ బస్కి పంచాయితీ నాయకులు సమర్ధి బాబురావు, కొర్రా సుబ్బారావు , సమర్ధి.దాసు, సమర్ధి .చంప, సమర్ధి కలిమ సమర్ధి పూర్ణిమ సమర్ధి నాగమణి కిల్లో జయంతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉలుకు పలుకు లేదు పూర్తికాని సచివాలయాల సంగతేంటి?

బిజెపి నాయకులు బోండ్ల చిరంజీవి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో 2020 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో మొదలైన ప్రస్థానం.పెత్తనం వారిదే. కాంట్రాక్టర్స్ వారే.వాలింటర్స్ వారే. వారు అధికారంలో ఉన్నప్పుడు మాటలు కోటలు దాటాయి.మత్తు వదిలిందా మాట లేదు? కాంట్రాక్ట్ తీసుకున్న సచివాలయాల ఊసు లేదు సచివాలయాల సంగతేంటి అని బిజెపి నాయకుడు బోండ్ల చిరంజీవి వైసీపీ నాయకులను మీడియా ద్వారా ప్రశ్నించారు. ఒక్క గూడెం కొత్తవీధి మండలంలోనే దుప్పుల వాడ,దారకొండ-2, ఆర్ వి నగర్,లకవరపుపేట సచివాలయాలు ఇంకా పూర్తి కాలేదు అని, వీటిపై మండలాభివృద్ధి అధికారులు ఆరా తీయకపోవడం ఒక ఎత్తు అయితే.. కాంట్రాక్టులు ఉలుకు పలుకు లేకుండా ఉండటంపై చిరంజీవి మండిపడ్డారు. వైసీపీ సచివాలయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో కట్టారు. వైసిపి అనుచరులే కాంట్రాక్టు తీసుకొని ఇంకా పూర్తి చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు జాప్యం చేయటం మంచిది కాదు. దేవరపల్లి పెదవలస రింతాడ దారకొండ-1, దామనాపల్లి, వంచుల, సీలేరు వంటి పంచాయతీల సచివాలయాలు పూర్తి అయినప్పుడు మిగతావి పూర్తి చేయటానికి మీకు మరో ఐదేళ్లు పడతాయా అని ఎద్దేవా చేశారు. త్వరలో పూర్తి చేస్తారో లేదో సమాధానం చెప్పకపోతే గ్రామ సభల్లో ప్రజలు సర్పంచులను నిలదీస్తారని చిరంజీవి హెచ్చరించారు.

## సింహగిరి మాడ వీధుల్లో రాపత్తు ఉత్సవాలు











**సింహాచలం, పెన్ పవర్, జనవరి 19 :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, సింహగిరిపై రాపత్తు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తిరువీధిలో స్వామి, దేవేరుల ఉత్సవమూర్తులు పదిరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తం స్వామివారికి శ్రీ పరంపద నాధుడు అలంకరణ చేసి, శ్రీదేవి, భూదేవి సమేతంగా సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి నిర్వహించారు. మహిళల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. ఆలయ స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివా సాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. స్తానాచార్యుల వారు మరియు దివ్య ప్రబంధ అధ్యాపకులు కలిసి దివ్య ప్రబంధాన్ని వైభవంగా గానం చేశారు. 19వరకు జరిగే ఉత్సవాల్లో రోజుకో అలంకారంలో స్వామివారికి తిరువీధి నిర్వహిస్తారు.

## అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా



**చోడవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని**

**సమన్వయకర్తగా గుడివాడ అమర్నాథ్**

**ములగాడ,పెన్ పవర్, జనవరి 19 :**విశాఖ తూర్పు నియోజకవర్గం నాయకులు ఆదివారం అమర్నాథ్ నివాసంలో కలిసి సాలువ మరియు పూలమాలతో సన్మానించారు, విశాఖ అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా చోడవరం ని యోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచే స్తానని.సమష్టి కృషితో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ గెలిపిం చేందు కు తన వంతు కృషి చేస్తామన్నారు. ని యోజక వర్గంలో పార్టీ శ్రేణులకు అందుబాటు లో ఉంటానని వారి సలహాలు సూచనలు తీసు కుంటానన్నారు. అధినేత వై.ఎస్ జగన్మో హన్ రెడ్డి ఆలో చనలకు అనుగుణంగా పార్టీ పురోగ తికి నిరంతరం శ్రమిస్తానన్నారు. పార్టీ జెండా మోసే కార్య కర్తలకు, అధినేత తరపున అండగా ఉం టానని ఈ సందర్భంగా భరోసా కల్పించడ మే కాకుండా వారిలో నూతనోత్సాహం నింపు తా ప్రతి ఒక్కరి నీ ప్రోత్సహిస్తా హామీ ఇచ్చారు. అం తేకాకుండా జగనన్న బాటలో నడిచే క్రమశి క్షణ గల వైఎస్ ఆర్సీపీ కార్యకర్తలను.పార్టీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా అధినేత జగన్మో హన్ రెడ్డి తరపు న భరోసా ఇస్తున్నానని పేర్కొ న్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి ,నియోజకవర్గం పరిశీలకు మొల్లి అ ప్పారావు , కార్పొరేట్లు కోరుకొండ వెంకట రత్న స్వాతి %-% దాస్ , అనుబంధ విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ ,బొండా ఉమామహేశ్వర రావు పార్టీ నాయుకులు దేవర కొండ మార్క%శీ%డే యలు, రామన్న పాత్రుడు, అక్కరమాని మంగ రాజు , కెల్లా సత్యనారాయణ , ముద్వల సురే ష్ , సురాడ దాస్ , పీతల గోవింద ,రవి కుమార్ , బొండా శ్రీను,ఉమ్మడి కళ్యాణ ,శ్రీనివాస్ రెడ్డి, పిల ప్రేమ,సూర్య నారాయణ రెడ్డి పాల్గొన్నారు

## కొత్తపల్లి జలపాతానికి పోటెత్తిన పర్యాటకులు





**స్టాఫ్ రిపోర్టర్,జీ.మాడుగుల/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి19:** అల్లూరి సీతారామరాజు జిల్లా జిమాడుగుల మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన కొత్తపల్లి జలపాతానికి పర్యాటకులు పోటెత్తారు. వీకెండ్ కావడంతో శనివారం, ఆదివారం పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు.జలపాతపు అందాలను తనివితీరా ఆస్వాదిస్తున్నారు.పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జలపాతంలో స్నానాలు చేసి సందడి చేశారు.

## త్యాగరాజ స్వామి వారి 178వ వర్ధంతి ఉత్సవాలు







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 19:** విశాఖపట్నం పిఠాపురం కాలనీ కళాభారతిలో ఈనెల 17వ తారీఖున ప్రారంభమైన త్యాగరాజు ఉత్సవాలలొ ట్రస్ట్ కార్యదర్శి శ్రీరామదాసు డాక్టర్ రాంబాబు, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పంతుల గోపాలరావు. మేనేజర్ మోహన్ దాస్ జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు.

ఆరేళ్ల నుంచి పది ఏళ్ల లోపల పిల్లలు 11మంది ఒకే వేదిక మీద కూర్చుని త్యాగరాజ స్వామి కృతులు అత్యంత అద్భుతంగా గానం చేసినప్పుడు ఉన్న ప్రేక్షకులు అందరూ హర్షద్వానాలతో చప్పట్లు కొట్టి వారిని ఎంతో ప్రోత్సహించి ఆనంది ఆనందించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో అద్భుతంగా పాడిన ఈ చిన్నారులు భావిభారత అద్భుత సంగీత కళాకారులవుతారు అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. పిల్లల గురువుని తల్లిదండ్రులను అభినందించి ప్రశంసించారు. త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం ఇలాంటి పిల్లలకి వేదిక ఇచ్చి ప్రోత్సహించాలని అని. అది ఈరోజు నెరవేరుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.కోశాదికారి సుసర్ల రామగోపాల్ పిల్లలు అందిరిని అభినందించారు.

ఉదయం 12 గంటలకు కచేరీలో డాక్టర్ ద్వారం త్యాగరాజు గాత్ర విద్వాన్సులు శ్రీ త్యాగరాజ స్వామి వారు అమ్మవారి మీద రాసిన అనేక పాటలను ఎంచుకొని అమ్మవారిని సాక్షాత్క రించేటట్టుగా అద్భుతంగా ప్రసంగిస్తూ గానం చేశారు. అందరికీ కీర్తన అర్థమయ్యేటట్టుగా తెలియజేస్తూ పాడిన పద్ధతిని అందరూ ఆనందించి ప్రశంసించారు. సీనియర్ కచేరిలలో కాళీ ప్రసాద్ వేణువు, శ్రీమతి లలిత చంద్రశేఖర్ గాత్రం, సుశారాపు లక్ష్మి గణపతి వైయలిన్, ఆచార్య.సరస్వతి విద్యార్ధి గాత్ర కచేరిలు అత్యున్నత స్థాయిలో ఉండి శ్రోతల హర్షద్వానాలతో అభినందించారు.

